క్లుప్తంగా

విద్యార్థులు పర్వతారోహణలో రాణించాలి



బహుమతి అందుకుంటున్న విద్యార్థిని

జగిత్యాల: భవిష్యత్‌లో విద్యార్థులు పర్వతారోహణ రంగంలో రాణించాలని ఎస్‌కేఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ అన్నారు. శుక్రవారం ఎస్‌కేఎన్ఆర్ కళాశాలలో బీకాం విద్యార్థిని అశ్విని ఆంధ్రప్రదేశ్ గుంటూరులో జరిగిన జాతీయస్థాయి పర్వతారోహణ శిబిరంలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి పొందారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి రాజు, సాయిమధుకర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం



వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

జగిత్యాలటౌన్: నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీస్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలను డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ పోటీలకు దాదాపు 200 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, షాట్‌పుట్, రన్నింగ్ తదితర విభాగాల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు శనివారం బహుమతులు అందజేయనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర వలంటీర్ మారం గణేశ్ తెలిపారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన చింతకుంట వాసులు



విప్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న నాయకులు

కథలాపూర్: మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను శుక్రవారం వేములవాడలో కలిశారు. చింతకుంట గ్రామంలో వచ్చే నెల 7వ తేదీనుంచి నిర్వహించే సత్యానంద ఆశ్రమ స్వర్ణోత్సవ వేడుకలకు రావాలని ఆహ్వానపత్రిక అందించారు. ఆశ్రమం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చెదలు సత్యనారాయణ, భైర మల్లేశం, గాజ ప్రభాకర్, లోక నర్సారెడ్డి, కుంట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి



ప్రచారం చేస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

మల్లాపూర్: ఇంటర్ పూర్తయిన విద్యార్థులను మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకయ్య కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థుల వద్దకు వెళ్లి కళాశాల అధ్యాపకులతో కలిసి ఆయన ప్రచారం చేశారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ప్రైవేటు కళాశాలలకు ధీటుగా 90శాతం ఫలితాలను సాధించిన ఏకైక కళాశాలగా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిలిచిందని అన్నారు. డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ, మెట్‌పల్లి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అవకాశాలు వినియోగించుకోవాలి

జగిత్యాల: విద్యార్థినులు ఏ అవకాశాలు వచ్చినా వినియోగించుకోవాలని మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మహిళ డిగ్రీ కళాశాలలో టీఎస్‌కేసీ ఆధ్వర్యంలో ఉన్నతి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఒరియంటేషన్ శిక్షణను విద్యార్థులు వినియోగించుకుని ఉన్నతస్థానంలో నిలవాలన్నారు. కార్యక్రమంలో టీఎస్‌కేసీ కో–ఆర్డినేటర్ నీరజ, తిరుపతి, రామకృష్ణ, ప్రమోద్‌కుమార్, వాసవి, శ్రీలత పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు



మోహన్‌రావుపేటలోని ఓ కాలనీలో మట్టి రోడ్డు

కోరుట్ల రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు వేయనున్నారు. అందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ నిధుల నుంచి రూ.45.33 లక్షలు ఖర్చు చేయనున్నారు. డీఆర్‌డీఏ అధికారుల సూచనలతో మండలంలోని 12 గ్రామాల్లో సీసీ రోడ్లు వేసేందుకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయగా కలెక్టర్ ఆమోదించారు.

12 గ్రామాల్లో సీసీ రోడ్లు..

మండలంలోని అయిలాపూర్‌లో రెండు రోడ్లకు రూ.7.5 లక్షలు, మోహన్‌రావుపేట రూ. 4 లక్షలు, పైడిమడుగు రూ.3.83 లక్షలు, ధర్మారం రూ.3.5 లక్షలు, చిన్నమెట్‌పల్లి లో 2 రోడ్లకు రూ.4 లక్షలు, యూసుఫ్‌నగర్ రూ.3.5 లక్షలు, నాగులపేట రూ.3.5 లక్షలు, కల్లూర్ రెండు రోడ్లకు రూ.2 లక్షలు, గుమ్లాపూర్ 3 రోడ్లకు రూ.3 లక్షలు, జోగిన్‌పల్లి రూ. 3.5 లక్షలు, వెంకటాపూర్ 3 రోడ్లకు రూ. 3 లక్షలు, మాదాపూర్ 2 రోడ్లకు రూ. 4 లక్షలు. మొత్తం రూ. 45.33 లక్షలకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఫైలును కలెక్టర్‌కు పంపించారు. కలెక్టర్ ఆమోదించి ప్రొసీడింగ్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

నామినేటెడ్ పద్ధతిలోనే పనులు

రూ. 5 లక్షల లోపు పనులు కావటంతో టెండరింగ్ కాకుండా నామినేటెడ్ పద్ధతిలోనే పనులు చేపట్టనున్నారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో ఉండటంతో సీసీ రోడ్ల పనులు స్థానిక కాంగ్రెస్ నాయకులకే అప్పగించనున్నారు.

అర్బన్ పార్క్‌తో ఆహ్లాదకర వాతావరణం

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



అర్బన్ పార్క్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జగిత్యాలరూరల్: పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చేందుకు అర్బన్ పార్క్ నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్‌ను కలెక్టర్ సత్యప్రసాద్, సీసీఎఫ్ బాసర సర్కిల్ అధికారి శర్వానంద్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. అటవీ పార్క్‌తో ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభిస్తుందన్నారు. రానున్న రోజుల్లో అర్బన్ పార్క్ టూరిస్ట్ హబ్‌గా మారుతుందన్నారు. అర్బన్ పార్క్ ప్రారంభోత్సవానికి తమకు సమాచారం అందించలేదని స్థానిక నాయకులు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే,అధికారులు సర్దిచెప్పడంతో శాంతించారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రవిప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

జగిత్యాల: జగిత్యాల పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్‌కు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వినతిపత్రం అందజేశారు. జగిత్యాల పట్టణ డ్రెయినేజీ చాలా పురాతనమైందని, మురికినీటితో చెరువులు కలుషితం అవుతున్నాయని పేర్కొన్నారు. భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ, అమృత్ స్మార్ట్‌సిటీ పథకాల కింద జగిత్యాలను ఎంపిక చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన మున్సిపల్ డీఈ



పుష్పగుచ్ఛం ఇస్తున్న డీఈ

జగిత్యాలటౌన్: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఆయన నివాసం ఇందిరాభవన్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ డీఈ నాగేశ్వర్‌రావు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావుకు ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలిపారు.

భరతమాత విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి



చైర్‌పర్సన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణంలో భరతమాత విగ్రహం ఏర్పాటు చేయాలని భారత్ సురక్షా సమితి నాయకులు కోరారు. ఈమేరకు శుక్రవారం బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్ రాజు, సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, బండారి మల్లికార్జున్ పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కించారు. రూ.4,25,793 ఆదాయం లభించినట్లు ఈవో రంగు రవికిషన్ తెలిపారు. కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్టీ మంచాల రాంగోపాల్, బాశెట్టి లవకుమార్, గౌరిశెట్టి రాజు, అర్చకులు మేడిపల్లి రాజన్నశర్మ, పర్యవేక్షణాధికారి సుజాత పాల్గొన్నారు.

దళారులకు డబ్బులు ఇవ్వొద్దు

మెట్‌పల్లి: ప్రభుత్వ పథకాల కోసం కొందరు దళారులు డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోందని, ప్రజలు అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సూచించారు. పట్టణంలోని 9వార్డులో శుక్రవారం జరిగిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

జగిత్యాలక్రైం: కోరుట్ల మండలం ఐయిలాపూర్ గ్రామ శివారుల్లోని ఓ మామిడితోటలో పేకాట ఆడుతున్న 9 మందిని శుక్రవారం జగిత్యాల సీసీఎస్ పోలీసులు పట్టుకుని రూ. 24వేలు స్వాధీనం చేసుకున్నారు. కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఐయిలాపూర్‌లోని మామిడి తోటలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడి చేసి ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకుని నగదు స్వాధీన చేసుకున్నట్లు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం తేజస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణ, పోలీస్‌శాఖ, సఖీ సేవలు, వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ చట్టాలపై వివరించారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు, మత్తుపదార్థాల వినియోగంతో జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తేజస్ నిర్వాహకులు అటుకుల శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు



మాట్లాడుతున్న డీఆర్‌డీవో రఘువరన్



పెగడపల్లిలో జాబితా వివరాలు వెల్లడిస్తున్న ఎంపీడీవో

ఇబ్రహీంపట్నం: పథకాలు పొందేందుకు పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని డీఆర్‌డీవో మండల ప్రత్యేక అధికారి రఘువరన్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నంలో ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్నా రాని వారు ఎవరైనా ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పది రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్‌చార్జి నర్సింగరావు, తహసీల్దార్ ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని జగిత్యాల రూరల్ ఎంపీడీవో రమాదేవి అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి, కల్లెడ, తక్కళ్లపల్లి, సంగంపల్లి, బాలపల్లి, కన్నాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బోనగిరి నరేశ్, ఆర్ఐ భూమయ్య, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

పెగడపల్లి: నాలుగు రోజులుగా ప్రజాపాలనలో భాగంగా వివిధ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన గ్రామ సభలు శుక్రవారం ముగిశాయి. మండలంలోని పెగడపల్లి, వెంగళాయిపేట, ఎల్లాపూర్, నంచర్ల, నరసింహునిపేట గ్రామాల్లో సభలు నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలను ఆయా గ్రామ సభల్లో అధికారులు చదవి వినిపించారు.తమ పేర్లు రాక పోవడంతో పలువురు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మనోహర్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, అధికారులు పాల్గొన్నారు.

బుగ్గారం: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయనీ,వివిధ సంక్షేమ ఫలాలకు సంబంధించిన జాబితాలలో పేర్లు రానివారు ఆందోళన చెందనవసరం లేదని అధికారులు తెలిపారు.ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం బుగ్గారం మండల కేంద్రంలో గ్రామసభ నిర్వహించారు. వివిధ పథకాలకు అర్హులైన వారి జాబితాను అధికారులు సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాజిద్, ప్రత్యేకాధికారులు,ఎస్సై శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధర్మపురి: సంక్షేమ పథకాల జాబితాలో తమ పేరు లేదని ప్రజాపాలన గ్రామసభలో దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని నక్కలపేటలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలో సంక్షేమ పథకాల్లో అర్హుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. వారి పేర్లు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

మల్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో నాలుగు రోజులుగా నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో సంక్షేమ పథకాల కోసం నూతనంగా 4170 మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు

కోరుట్ల: అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కల్లూర్ రోడ్డులో కోరుట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించనున్న జర్నలిస్టు అమరుల స్మారక స్థూపానికి నర్సింగరావు శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు చంద్ర శేఖర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

మల్లాపూర్: అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. చిట్టాపూర్‌లో గ్రామ సభలో మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీవో జగదీష్, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

కోరుట్ల డిపో సందర్శన

కోరుట్ల: కోరుట్ల ఆర్టీసీ డిపోను శుక్రవారం కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు సందర్శించారు. డిపోలోని సెక్షన్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. డిపో మేనేజర్ మనోహర్, ఆఫీస్ సూపరింటెండెంట్ గంగారాం, బాబు, ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైవర్లకు అవగాహన

రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా జగిత్యాల డీటీవో శ్రీనివాస్ శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు సూచించారు. డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. డిపో మేనేజర్ మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల: దేశంలో బాలికలను ప్రోత్సహించి, బాలికలు అన్ని రంగాల్లో రాణించేలా అందరూ కృషి చేయాలని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ హేమంత్ అన్నారు. శుక్రవారం బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 187 మంది బాలికలకు ఎనీమియా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సుదీర్ కుమార్, వైద్యులు కనకదుర్గ, శ్రీలత, జ్యోత్స్న, శ్రావణి పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

మల్లాపూర్: మండలంలోని ముత్యంపేటలో శుక్రవారం పుల్లూరి నరేశ్ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. నరేశ్ ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో ఒబులాపూర్‌లో శుభకార్యానికి వెళ్లారు. ఇదే అదునుగా దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువాలోని 2 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. బాధితులు సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచాం ఇచ్చారు. సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై రాజు ఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు.

నేడు ఓటరు దినోత్సవ ర్యాలీ

కోరుట్ల: జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇట్యాల కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి నంది చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయనున్నట్లు, కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్‌రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు ర్యాలీలో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

నేడు రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహావిష్కరణ

మెట్‌పల్లి: పట్టణంలోని మార్కెట్ యార్డు ఎదురుగా ఏర్పాటు చేసిన రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించనున్నట్లు మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అల్లూరి మహేందర్‌రెడ్డి తెలిపారు. విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం వారు పరిశీలించారు. విగ్రహావిష్కరణకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్‌తో పాటు పలువురు నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు.



కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట శివారులో నక్కల ఒర్రె సమీపంలో రాళ్లవాగు ప్రాజెక్టు కుడికాలువకు తరుచుగా గండి పడటంతో శాశ్వత పరిష్కారం చూపాలని రూ. 20 లక్షలతో సైఫాన్ ఇటీవలే నిర్మించారు. సైఫాన్, కాలువ కలిసే చోట రాళ్లతో రివిట్‌మెంట్ నిర్మించకపోవడంతో నీటి ఉధృతి పెరిగితే కాలువ కట్ట కొట్టుకుపోయే ప్రమాదముందని రైతులు అంటున్నారు. అధికారులు చొరవ చూపి కట్ట మరమ్మతులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
నగేశ్, నీటిపారుదల శాఖ డీఈ, సెల్ నంబర్: 7981682549

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

అభివృద్ధి, సంక్షేమానికి నిలబడి కొట్లాడుతా

• కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

మల్లాపూర్: నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి నిలబడి కొట్లాడుతానని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాల్లో కోత పెడుతూ ప్రజలను, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తోందన్నారు. అనంతరం మొగిలిపేటలో ఆత్మహత్యయత్నం చేసిన మాజీ సర్పంచ్ వంతడపుల నాగరాజును పరామర్శించారు. రాఘవపేటలో బోర్‌వెల్ మోటార్‌పంపును ప్రారంభించారు.పలువురు లబ్ధిదారులకు క్యాంపు కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజనఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి,నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



లబ్ధిదారులతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల: మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శుక్రవారం భూమిపూజ చేశారు. గొల్లపల్లెలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ, రామన్నపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి, తాటిపల్లి బాలికల గురుకుల కళాశాలలో ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కళాశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు. మండల కేంద్రంలో నిర్మించిన మల్యాల సింగిల్ విండో భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రంలో మహాలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లేశ్వరీ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో స్వాతి, తహశీల్దార్ మునీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ప్రతీది సాధించవచ్చని నవ్య కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతో పాటు, ప్రతి దాంట్లో పాల్గొన్నప్పుడే సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గొల్లపల్లి: జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకుని మోడల్‌స్కూల్‌లో గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్ అండ్ థైర్ కెరీర్ అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పిన్సిపాల్ రవి, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కో కన్వీనర్‌గా రమేశ్

సారంగాపూర్: బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కో కన్వీనర్‌గా బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గర్షకుర్తి రమేశ్ నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు తెలంగాణ ఓబీసీ నాయీ బ్రాహ్మణ రాష్ట్ర కన్వీనర్ గోవింద్ బక్ష్ ఆనంద్‌కుమార్ రమేశ్‌కు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కన్వీనర్‌గా స్వామి..

గొల్లపల్లి: బీజేపీ ఓబీసీ మోర్చా నాయీబ్రాహ్మణ సెల్ జిల్లా కన్వీనర్‌గా మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన ముత్యాల స్వామిని నియమిస్తూ స్టేట్ కన్వీనర్ గోవింద్‌బక్ష్ ఆనంద్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్వామి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం: కొత్తగా రైతు భరోసా పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 1 2025 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా దర ఖాస్తు ఫారంతో పాటు ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్‌లు జతచేసి ఆయా గ్రామాలలోని రైతు వేదికలో ఏఈవోలకు ఈ నెల 30 వరకు దరఖాస్తులను అందజేయాలని ఆయన తెలిపారు.

జాతీయ జెండా వద్ద అంబేడ్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి

కథలాపూర్: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా వద్ద రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని కథలాపూర్ మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కథలాపూర్‌లో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం హరీశ్, పొడెటి రమేశ్, రాజేందర్, వంశీ, గంగారాజం పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

రాయికల్: మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన బొర్రెగల్ల గంగుకు ఇటీవల శస్త్ర చికిత్స జరగగా, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవతో రూ.27 వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరైంది. శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గోపి రాజిరెడ్డి, తలారి రాజేశ్, గరిపెల్లి శ్రీనివాస్, గంగమల్లయ్య, బాబు, పాల్గొన్నారు.

గంభీర్‌పూర్ మండలం ఏర్పాటు చేయాలి

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్ గ్రామాన్ని మండలకేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్తులు తహసీల్దార్ వినోద్‌కు వినతిపత్రం ఇచ్చారు. గంభీర్‌పూర్‌లో శుక్రవారం ప్రజాపాలన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. సభ ప్రారంభం కాగానే కొత్తగా గంభీర్‌పూర్ మండలం ఏర్పాటు విషయంపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు పోతు శేఖర్, డిష్ నర్సయ్య, దాసరి జలంధర్, జవ్వాజి చౌదరి, బాబశంకర్, గంగారాం పాల్గొన్నారు.

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల: మనోజ్ - 8074811004
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా:
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com